
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 25 జనవరి 2025


## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



- పంటలు సాగు చేసే భూములకే రైతు భరోసా.
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ.
- గుంతపల్లి గ్రామసభకు హాజరైన కలెక్టర్.


మిగతా 4లో


## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన

**: జిల్లా కలెక్టర్ మను చౌదరి**




మిగతా 4లో


## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- అతి వేగం నియత్రించాలి
- వెహికల్ కు పూర్తి పత్రాలు కల్గి ఉండి డ్రైవింగ్ చేయాలి.
- బైక్ పై హెల్మెట్ లేకుండా ప్రయనించవద్దు
- రోడ్డు భద్రతా వారోత్సవాల బైక్ ర్యాలీ ప్రారంభోత్సవం లో

**: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**


మిగతా 5లో




## సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర ప్రశంసనీయం

: మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ**



జిన్నారం మేజర్ న్యూస్:ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు కీలక పాత్ర వహిస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం బొల్లారం మున్సిపల్ లో నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సర క్యాలెండర్ను బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు పి,జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకమైంది అన్నారు.ఈ క్రమంలో నేటి దినపత్రిక సూర్య నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిగా నిలుస్తుందని ప్రశంసించారు.కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నేటి దినపత్రిక జర్నలిస్ట్ యు.చంద్రశేఖర్, స్థానిక కౌన్సిలర్లు, గోపాలమ్మ, కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్, స్థానికులు డాక్టర్ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన అంగన్వాడి చిన్నారులను పరామర్శించిన

**: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**







మిగతా 5 లో

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..!?

**- అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం శోచనీయం - అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు : టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమని, రేషన్ కార్డులపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులు అందరికి వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని నాయిని యాదగిరి తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు, పట్టణాలలో వార్డు సభలు జరుగుతున్నాయని ఆయా పథకాలకు అర్హులైన వారు సభల వద్దకు వెళ్లి అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అన్ని పథకాల కోసం లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల్లోనే ఎంపిక చేస్తారని, అర్హత ఉండి జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీల నాయకుల విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ది కోసం పాకులాడుతున్నారని, సభల వద్ద ప్రజల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అర్హులు అందరికీ అందిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందుతున్నామని, 500 కు గ్యాస్ తీసుకుంటున్నామని, ఐదు నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచుకున్నామని నాయిని యాదగిరి గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేసి ఎప్పుడూ లేనివిధంగా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ప్రభుత్వం డబ్బులను జమ చేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ నాలుగు పథకాలను కూడా ప్రభుత్వం అర్హులకు అందజేసి విజయవంతంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, సంక్షేమ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎవరు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 31న కార్మిక భవన్ లో జరిగే సభను విజయవంతం చేయాలి

**: భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం**



సిద్దిపేట:మేజర్ న్యూస్:భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 31న రాష్ట్ర రాజధానిలోని కార్మిక భవన్ లో జరిగే భవన నిర్మాణ రంగాల కార్మిక సభకు రాష్ట్రంలోని కార్మికులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం పిలుపిచ్చారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు దరిపల్లి చంద్రం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.తమ డిమాండ్లను వివరిస్తూ వెల్ఫేర్ బోర్డుకు తమ కార్మికుడినే చైర్మన్ గా నియమించాలని,సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పకుండా టెండర్లను రద్దు చేయాలని,కార్మికులకు శాశ్వత కాలం కార్డులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రతి ఒక్క కార్మికునికి 55 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,బోగోస్ కార్డులను వెంటనే తొలగించాలని,లేబర్ కార్యాలయంలోనే మీ సేవ సెంటర్ ఏర్పాటు చేయాలని,ఉపాధిహామీ కార్మికులను పర్మినెంట్ గా బోర్డులో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తొట్ల పర్శ రాములు,రాష్ట్ర సలహాదారుడు దొంతి కేశవులు,జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్,కార్మికులు కుంబోజీ విద్యాకర్,జంగిటి శ్రీను,మల్లేశం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుబుక్కు కొత్తగా వచ్చినవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి



గజ్వేల్ మేజర్ న్యూస్ : రైతు భరోసా పథకం కింద 31-12-2024 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు, ఇదివరకు పాస్ పుస్తకం వచ్చి రైతు భరోసా, రైతుబంధు పథకం కింద దరఖాస్తు పెట్టుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని గజ్వేల్ అగ్రికల్చర్ డివిజన్ ఏడిఏ బాబునాయక్ సూచించారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఎకౌంటు సేవింగ్ ఖాతా ఈకేవైసీ అయిన జిరాక్స్, దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో లేదా మీ గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు 26-1-2025 లోపు ఇవ్వగలరని సూచించారు. రైతు భరోసా పథకం కింద అకౌంట్ నెంబర్ మార్పులు లేదా వేరే కారణాలతో ఎకౌంట్ నెంబర్లు మార్చాలనుకునే రైతులు కూడా 26-1-2025 వరకు దరఖాస్తు నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారం మీద రాసి ఇవ్వగలరని పేర్కొన్నారు.

# 16 వార్డులో ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ...

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ మార్కండేయ స్కూల్ ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అధ్యక్షతన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మరియు ప్రత్యేక అధికారి రియాజ్, మున్సిపల్ కమిషనర్ ఉమా, కౌన్సిల్ సభ్యులు ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, కోడూరు అంజయ్య, సత్యం, శివరాజ్ పాటిల్ మరియు వార్డు ప్రజలు హాజరు కావడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లకు అర్హులైన ప్రతి ఒక్కరినుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నర్సింలు, ఆర్పీ శ్రీదేవి, రమాదేవి, బిల్ కలెక్టర్ సతీష్ కుమార్, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం



మద్దూరు/దూల్మిట్ట,మేజర్ న్యూస్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగా దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామ బురుజు నుండి సంగారెడ్డి వరకు చేపట్టే అమరవీరుల జ్యోతి యాత్రను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ నాటి అమ-రవీరుల కలలను నిజం చేసే దానికోసం ఎత్తిన ఎర్రజెండా విడవకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుంది సిపిఎం పార్టీ అన్నారు. సంగారెడ్డిలో జరిగే సిపిఎం పార్టీ నాలుగవ మహాసభలకు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ బృందాకరత్, బివి రాఘవులు, తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, తాడూరు రవీందర్, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, నాయకులు పోలోజు శ్రీహరి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ గ్రామంలో పకడ్బందీగా నిర్వహించిన

**గ్రామ సభ పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య , మాజీ వైస్ చైర్మన్ మహంకాళి**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని షాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు ప్రజా పాలన గ్రామ సభ సమావేశాన్ని పకడ్బందీగా నిర్వహించిన గ్రామ ప్రత్యేక అధికారి పంచాయతీ రాజ్ ఏఈ దేవయ్య,పంచాయతీ కార్యదర్శి షరీఫ్, హాజరైన ప్రజాప్రతినిధులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభ ఇందిరమ్మ ఇళ్ల ఆత్మీయ భరోసా,రైతు ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డుల సంక్షేమ పథకాలను నిజమైన పెద ప్రజలకు చేకూర్చాలని చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభ అని అన్నారు.గ్రామంలో ప్రజలందరు దరఖాస్తులను ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమములో గ్రామ స్పెషల్ అధికారి పంచాయతీ రాజ్ ఏఈ దేవయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య మార్కెట్ కమిటీ మాజీ వైస్ మహాకాళి, పంచాయతీ కార్యదర్శి షరీఫ్, నాయకులు మారుతీ రావు పాటిల్, మరియు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పరిపాలనలో ఒక రేషన్ కార్డు అన్న ఇచ్చారా

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్... మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్



గజ్వేల్ మేజర్ న్యూస్ : గత పదేండ్లు టిఆర్ఎస్అధికారంలో ఉండి ఏనాడైనా గ్రామసభలు నిర్వహించి ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం 6 పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఏనాడైనా గజ్వేల్ నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకున్నారా ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా గజ్వేల్ కు వచ్చిన దాఖలాలు లేవని ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడు లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో అధికారుల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందన్నారు నియోజవర్గానికి చెందిన కొంత మంది టిఆర్ఎస్ నేతలు తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నయా పైసా నష్టపరిహారం ఇవ్వకుండా ఇల్లు లేని నిరుపేదలుగ మార్చారన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు చేరకుండా టిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని సర్దార్ ఖాన్ ఘాటుగా విమర్శించారు కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని తన వ్యక్తిగత కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రజల సమస్యలు తీర్చాలని ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కోరారు ఈ కార్యక్రమంలో వహీద్, సమీర్, నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, , గడిపల్లి శ్రీను, బోస్, జాకీర్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



కొండపాక మేజర్ న్యూస్.... కాకతీయుల కాలం నాటి పురాతన ప్రాశస్త్యం కలిగిన మహిమాన్విత క్షేత్రం దుద్దెడ శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా వేదమంత్రాల ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమాలు,సాయంత్రం బ్రహ్మోత్సవాలలో అపూర్వఘట్టం శకటోత్సవం(బండ్ల పండుగ) ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు,వాహనాలు తిరగడం కన్నుల పండవగా ఘనంగా సాగింది. ఉత్సవాలలో శాంతిభద్రతల రక్షణకు సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.రాజీవ్ రహదారిపై వాహనాలకు ఆటంకం కలగకుండా టోల్ ప్లాజా సిబ్బంది ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, సభ్యులు పెద్దంకుల శ్రీనివాస్, పెద్ది కుమార్, గోనె శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్,అమిరిశెట్టి వెంకటేశం,వడ్లకొండ శ్రీనివాస్, నర్ర దేశాయి రెడ్డి, రాఘవ రెడ్డి,మంచాల చిన్న శ్రీనివాస్, పెద్ది నర్సయ్య, పబ్బోజు రాజయ్య, పబ్బోజు శ్రీనివాస్,వెంకటరమణ, తాజా మాజీ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా వైదిక నిర్వహణ గ్రామ పారంపర్య పురోహితులు, వేద బ్రాహ్మణులు గొల్లపల్లి రఘురామ శర్మ, కోట శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో పూజ కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 12వ వార్డులో ప్రజా పాలనా కార్యక్రమం లో పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు నందు తెలంగాణ ప్రభుత్వం తరపున నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని పట్టణ పురపాలక సంఘం పక్షాన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు సభాధ్యక్షతన ప్రజా పాలనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రజల నుండి రేషన్ కార్డులకు సంబంధించిన, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు సంబంధించిన దరఖాస్తులను వార్డు ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క పేదవాడికి ప్రభుత్వ పతకాలు చేరేలా ఈ పథకాన్ని రూపొందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏ ఒక్క పేదకుటుంబం కూడా నిరుత్సాహ పడకుండా ప్రజల వద్దకే పాలన అన్నట్లు మన వార్డులోనే ప్రజా పాలనను నిర్వహించి మనకు అవసరమైనటువంటి రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇండ్లు పొందేలా, ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల లబ్ధి చేకూరేలా, రైతులకు రైతు భరోసా లాంటి పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి నేరుగా ప్రభుత్వానికి ఆపీలు చేసుకోవడానికి ఈ ప్రజాపాలన కార్యక్రమం ఎంతగానో దోహ పడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు అన్నారు. ఈ కార్యక్రమాన్ని 12వ వార్డు ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోగలరని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ టి.పి.ఓ భాస్కర్, మార్కెట్ కమిటీమాజీ డైరెక్టర్ నాగభూషణం, మున్సిపల్ సిబ్బంది శ్రీకాంత్, శివ, నరేష్, ఆర్.పి.లు శారద, ఓ.బి.మాలె అనిత, ఉషా కిరణ్ యూత్ సభ్యులు, పిఎంఆర్ యువసేన సభ్యులు మరియు 12వ వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించిన
## ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, సిద్దిపేట ఏసిపి మధు, కలసి 26 జనవరి రిపబ్లిక్ డే నిర్వహించే సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని శుక్రవారం రోజున పరిశీలించారు. పరేడ్ నిర్వహించే ప్రదేశాన్ని, డయాస్, పార్కింగ్ ప్రదేశాలు విఐపి గ్యాలరీ, స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించి తగు ఏర్పాట్ల గురించి అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సలీమ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆత్మీయభరోసా అందించాలి

### మాజీఎంపీపీ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,ఎర్ర యాదయ్య



సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్: గ్రామంలో చాలా మంది నిరుపేదలు ఉపాధి హామీ పని చేసినప్పటికి కొంతమందిని మాత్రమే ఆత్మీయ భరోసా కు ఎంపిక చేయడం సరికాదని, అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకోవాలని రూరల్ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రయాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంశంపై విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రయాదయ్య మాట్లాడుతూ ఎలాంటి పార్టీ బేదాలు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆత్మీయభరోసా పథకం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ యాదయ్య, ఐలారెడ్డి, శేఖర్, ఐలారెడ్డి, షాదుల్, రాజు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం కొల్లూరు గ్రామనికి చెందిన పురం ఆంజనేయులుకు 22,000 రూపాయలు, గొడుగు పద్మకు 19,500 రూపాయలు, మల్లం మంగమ్మకు 9,000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతిస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్ నాయకులు పురం ఆంజనేయులు, దామగాళ్ల ప్రభాకర్, పురం అనిల్, నిమ్మరాజ్ సత్తయ్య, గొడుగు సత్తయ్య, కుమ్మరి కిష్టయ్య, గొడుగు కిష్టయ్య, గొడుగు రఘుపతి, కమ్మరి రాంచంద్రం, నిమ్మరాజ్ నవీన్, గొడుగు నర్సిములు, అంతగౌని సత్తయ్య, జీడిపల్లి రాజు, మాసంపల్లి ఆంజనేయులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలి



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలని గుర్రాలగోంది గ్రామ మాజీ సర్పంచ్ మట్టె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ హరీష్ లు తెలిపారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో వారు విద్యార్థులకు 70 వేల విలువగల దుస్తులతో పాటు, అందరికీ ఆల్ ఇన్ వన్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. టెన్ జిపిఏ సాధించిన విద్యార్థులందరికీ పదివేల నగదు ప్రోత్సాహం అందిస్తామని మాజీ ఎంపీటీసీ హరీష్ తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఆధ్వర్యంలో దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## : కలెక్టర్ వల్లూరి క్రాంతి



సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి : సంక్షేమ పథకాల అమలులో భాగంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రైతు భరోసా 4 పథకాలను ఈనెల 26 నుండి అమలు చేస్తున్న సందర్భంగా గుంతపల్లిలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ వల్లూరి క్రాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించి అర్హుల జాబితాను అధికారులు గ్రామ సభలలో చదివి వినిపిస్తున్నారని ఇప్పటివరకు జాబితాలో రానివారు గ్రామ-సభలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియని జాబితాలో పేర్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని గ్రామసభ తర్వాత మండల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రామ సభలలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నారా అని ఎంపీడీవోను కోరగా ఎంపీడీవో కార్యాలయంలో భద్రపరుస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. పేర్లు ప్రకటించిన జాబితాలో అర్హులు కానీ పేర్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాలుగు పథకాల కౌంటర్లను పరిశీలించి దరఖాస్తులు ఏ విధంగా వస్తున్నాయని దరఖాస్తుదారులకు ఇబ్బందిగా ఉంటే అధికారులు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి. ఎంపీడీవో శ్రీనివాస్. తాసిల్దార్ అనిత. వ్యవసాయ అధికారి లయోలా. ఆర్ ఐ మహాదేవ్. గ్రామ కార్యదర్శి లావణ్య. అంగన్వాడీ టీచర్లు సక్కుబాయి. జానకి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



**పథకాల అమలుపట్ల గ్రామస్తుల హర్షం** : ప్రజా పాలన సంక్షేమ పథకాల అమలు గ్రామ సభల ద్వారా గ్రామస్తుల సమక్షంలో అమలు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జాబితాలో పేర్లు రానివారు గ్రామ సభలో దరఖాస్తులు చేసు కొని కల్పించినందుకు అర్హులైన వారందరికీ పథకాలు వర్తింపజేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన

## : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. మైదానంలో స్టేజీ, ప్రక్కన విఐపి, మీడియా, ఇతర ప్రజాప్రతినిధులు సిట్టింగ్ అరేంజ్మెంట్ గూర్చి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవవందనం, పరేడ్ పరిశీలన, ప్రోటోకాల్, కల్చరల్ ప్రోగ్రామ్స్, తదితర అంశాల గురించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. మైదానంలో అందరికి డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు పారిశుద్ధ్య ఏర్పాట్ల సైతం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కూమార్ కి తెలిపారు. స్వాతంత్య సమరయోధులకు సన్మాన ఏర్పాట్లు, వివిద డిపార్ట్మెంట్ వారిగా ప్రభుత్వ పథకాలను తెలియజేసే శకట ప్రదర్శన సంభదిత ఏర్పాట్లను చూసుకోవాలని అర్బన్ తహసిల్దార్ సలీం కి తెలిపారు. మైక్ సిస్టమ్ తో పాటు కల్చలర్ ప్రోగ్రామ్స్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఐ& పిఆర్ డిప్యూటీ ఇఇ కి తెలిపారు. పోలిస్ పరేడ్ మరియు చుట్టు గట్టి పోలిస్ బందోబస్తు ఉంచాలని ఏఆర్ అడిషనల్ డీసీపి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ రోజు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. అందరి అధికారుల సమన్వయం తో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, ఎసిపి మదు, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, డీపీఆర్ఓ రవికుమార్, ఐ &పిఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపాల్, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, పోలిస్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికా విద్యతో సమాజాభివృద్ధి సాధ్యపడుతుంది: డి డబ్ల్యు ఓ హైమావతి




శుక్రవారం తెలంగాణ సంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల మెదక్ జిల్లా లో మహిళా శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి శాఖల సమన్వయంతో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరములు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు భారం కాదు.. భవితకు సోపానం అన్నారు.బాలబాలికలను తల్లిదండ్రులు సమానత్వంతో చూడాలిలిజాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళా ఉపాధ్యాయులు కనిపెట్టుకొని ఉంటున్నారని, అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహహింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జగదీశ్వర్, సిడిపిఓ హేమభార్గవి , ఏసిడిపిఓ వెంకటరమణ జి సి డి వో జగదీష్ , సిడబ్ల్యుసి సభ్యులు సఖి కార్డినేటర్,భరోసా కార్డినేటర్, ప్లాన్ ఇండియా టీం. మహిళా సాధికారత టీం కోఆర్డినేటర్ సంతోషి. జండా స్పెషలిస్ట్ నాగమణి కవిత, రమేష్ సంతోష్ లక్ష్మణ్, స్కూల్ ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ అండ్ విద్యార్థులు మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు.

## విలీన గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- రెండు కోట్ల 38 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం**



అమీన్ పూర్,మేజర్ న్యూస్: అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, దయారా పరిధిలో రెండు కోట్ల 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం పటేల్ గూడ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ నుండి మంచి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. విలీన గ్రామాల పరిధిలో ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, జలమండలి జీఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దండే సునీత సత్యనారాయణ, మాజీ సర్పంచులు నితీశా శ్రీకాంత్, కృష్ణ, రాజు, భాస్కర్ గౌడ్, మల్లేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం నాడు టీయూఎఫ్ఐడిసి బాలన్స్ ఫండ్స్ 2 కోట్ల 85 లక్షల రూపాయలు తో చేపట్టబోయే పనుల శంకుస్థపన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎంఎల్ఏ, చింత ప్రభాకర్ రావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాల వివరాలు బసవేశ్వర్ బొమ్మ నుండి అయ్యప్ప ఎస్ మార్ట్ సూపర్ మార్కెట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం అంచనా విలువ 30 లక్షలు మరియు ఎంఎల్ఏ చౌరస్తా నుండి ఎల్లమ్మ కుంట వరకు సీసీ డ్రైన్ నిర్మాణం అంచనా విలువ 48 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ అపర్ణ పటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్, ఇంద్రమోహన్ గౌడ్,విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష, కోడూరి అంజయ్య, సాతని శ్రీశైలం, మోబిన్, వీరేశం, సత్యం,మునిసిపల్ అధికారులు మరియు పట్టణ ప్రముఖులు పలుగొనడం జరిగింది.

## 9వ వార్డులో ప్రజ పాలనలో భాగంగా

**గ్రామసభ నిర్వహించిన అధికారులు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ ప్రజ పాలనలో భాగంగా అధికారులు గ్రామసభ నిర్వహించారు. వివిద సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను సేకరించారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ లాడే మల్లేశం, కాంగ్రెస్ నాయకులు లాడే బాలు యాదవ్, శ్రీశైలం యాదవ్, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గాయపడిన అంగన్వాడి చిన్నారులను పరామర్శించిన

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...అంగన్వాడి కేంద్రం భవనం పై పెచ్చులు ఊడి గాయపడిన అంగన్వాడి చిన్నారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు.నారాయ-ణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రం నిర్వహించే భవనం పై కప్పు పెచ్చులూడి పడడంతో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న ఐదుగురు చిన్నారులు గాయల పాలయ్యారు. వీరిని వెంటనే అధికారులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలిసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయ-ణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, మిగతా ఇద్దరినీ అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు.చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు.చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ధైర్యం చెప్పారు.ఈ ఘటనపై విచారణకు ఆదేశించడం జరిగింది. బాధ్యులైన వారిపై కఠించారు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బి డబ్ల్యు ఓ వసంతకుమారి, ఆర్డీవో అశోక్ చక్రవర్తి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- అతి వేగం నియత్రించాలి
- వెహికల్ కు పూర్తి పత్రాలు కల్గి ఉండి డ్రైవింగ్ చేయాలి.
- బైక్ పై హెల్మెట్ లేకుండా ప్రయనించవద్దు
- రోడ్డు భద్రతా వారోత్సవాల బైక్ ర్యాలీ ప్రారంభోత్సవం లో

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డు భద్రతా వారోత్సవాల లో బాగంగా బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించలని,అతి వేగం నియంత్రించాలని, వాహనా దారులు అన్ని పత్రాలను కల్గి ఉండాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయొద్దన్నారు. మెదక్ జిల్లాలో హెల్మెట్ లేనిదే పెట్రోల్ పంపులో ఇక పెట్రోల్ పోయారు దీనికి సంబంధించి మార్గదర్శకాలు తయారుచేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల అనంతరం త్వరలో జిల్లాలో ప్రవేశపెట్టనున్నట్లు మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.రోడ్డు భద్రత మాసఉత్సవాలలో భాగంగా మెదక్ కలెక్టరేట్ నుండి వెల్కమ్ బోర్డు వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు..జిల్లా ఎస్పీ ఉ





దయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు పెట్టుకోవాలనీ విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్క వాహనానికిఇన్స్యూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు..మద్యం తాగి వాహనాలు నడపరాదనీ కోరారు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి దూరం అవుతారని చెప్పారు..పోలీసులు వాహనాలు తనిఖీ చేసినప్పుడు కిలోమీటర్లు మేర వాహనలు ఆపుతున్నారనీ వాహనలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు..వాహనలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాడం వలన రోడ్ ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ఈ నెల26 న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలోనీ కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా శకటాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడానికి ఈ రోజు వరకు జాభితా ఇవ్వాలని సూచించారు.వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి అనువుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు పోలీస్ పెరెడ్ గ్రౌండ్ లో పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు.



గ్రౌండ్ లో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ విద్యాలయం లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



పటాన్ చెరు మేజర్ న్యూస్... పటాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామ పరిధి లో గల విజ్ఞాన్ విద్యాలయంలో 23జనవరి 2025 న వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసినటువంటి గీతా భాస్కర్ (ప్రముఖ సినీ నటులు డైరెక్టర్ తరుణ్ భాస్కర్ అమ్మ ) , శ్రావణ్ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హాజరయ్యారు.ముఖ్య అతిథి గీతా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రుల కు ప్రేమ ఆప్యాయతలు పంచాలని, చరవాణి సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని అలాగే బయటి ఆహార పదార్థాలను తినకుండా ఇంట్లోనే తయారు చేసిన వంటలను మాత్రమే తినాలని "ఆరోగ్యమే మహాభాగ్యం" కాబట్టి వ్యాయామం యోగ లాంటివి చేయాలని ,ప్రతి ఒక్క






విద్యార్థి లో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని దానిని గుర్తించి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలి అని అన్నారు తను చూసిన అన్ని విజ్ఞాన్ శాఖలలో విశాలమైన ప్రాంగణం పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని ,విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాక్షించారు. శ్రావణ్ మాట్లాడుతూ వివిధ రకాలైన ఆన్లైన్ గేమ్ లకు, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని పుస్తకాల లో ఎంతో పరిజ్ఞానం ఉంటుందని మనకు విలువైన జ్ఞానాన్ని అందిస్తాయని భారతం , భాగవతం, రామాయణం వంటి గ్రంథాలను చదవడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదగవచ్చని విద్యార్థులకు శుభాశిస్సులు అందించారు తల్లిదండ్రులతో ఎక్కువ సేపు గడపాలని ప్రేమ గా మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఆంగ్ల విషయ కో ఆర్డినేటర్ నిజాంపేట వైస్ ప్రిన్సిపాల్ పద్మ సాంఘీక శాస్త్ర కో ఆర్డినేటర్ శ్రీ మైకేల్ ,వివిధ. పాత్రికేయులు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మవల్లి మాట్లాడుతూ ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుల తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ,ఆటలు, వైజ్ఞానిక రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ : శుక్రవారం, జిల్లాలోని హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో డాటా ఎంట్రీ కొనసాగుతోన్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్లైన్ డేటా నమోదు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, అర్హులకు ఈ సంక్షేమ పథకాలను అందించేందుకు గాను సదరు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను ఆన్లైన్ లో సంక్షిప్తం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం స్థానిక డైట్ కాలేజీ లో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఏర్పాటును పరిశీలించారు.ఈ పరిశీలనలో ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, తహసీల్దార్ సింధు రేణుక ,సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొట్టాల యాదగిరి ముదురాజ్ ను సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

గజ్వేల్ మేజర్ న్యూస్ : అఖిల భారతీయ కొలీ సమాజ్ కార్యవర్గ సభ్యుని గా ఎన్నిక కావడం మరింత బాధ్యత పెంచిందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి అన్నారు. గురువారం రోజు గజ్వేల్ లోని తన కార్యాలయంలో ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరామ్ నర్సింలు ముదిరాజ్, వర్గల్ మండల అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం కుకునూర్ పల్లి మండల నాయకులు రెడ్డమైన శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు లింగ సత్యనారాయణ ముదిరాజ్, జగదేవపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు చందు ముదిరాజ్ అఖిల భారతీ-య కొలిసమాజ్ కార్యవర్గ సభ్యులు కొట్టాల యాదగిరిని కలసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ లో జరిగిన అఖిల భారతీయ కొలి సమాజ్ సమావేశంలో కొట్టాల యాదగిరి ముదిరాజ్ అఖిల భారతీయ కొలిసమాజ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం పై గజ్వేల్ నియోజకవర్గ గౌరవంగా భావిస్తున్నామని, అదేవిదంగా ఆయన ముదిరాజ్ కులస్తులకు చేసిన సేవలను గుర్తించి ఆయనకు అఖిల భారతీయ కొలీ సమాజ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అఖిల భారతీయ కొలి సమాజ్ అధ్యక్షులు వీరేందర్ కశ్యప్, కార్యానివాహక అధ్యక్షులు రోటం భూపతి ముదిరాజ్ ,రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతరావు ముదిరాజ్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ



అఖిల భారతీయ కొలీ సమాజ్ లో సభ్యునిగా ఎన్నికవ్వడం నామీద మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, మత్స్యకార సమస్య ల మీద అలుపెరుగనిపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అఖిల భారతీయ కొలీ సమాజ్ కార్యవర్గ సభ్యునిగా ఎంపిక కావడం గజ్వేల్ ముదిరాజ్ సంఘాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని కొట్టాల యాదగిరి పేర్కొన్నారు.

## ప్రజా పాలన కాదు ఇది రాక్షస పాలన : గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు



గజ్వేల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామసభలో భాగంగా గురువారం రోజు గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో మధ్యాహ్నం నిర్వహించిన గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మెదక్ ఎంపీ, ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి చిత్ర పటాలు లేకుండా గ్రామ సభలు నిర్వహించడం ఏంటని అని ప్రజాపాలన ఇన్చార్జి అధికారి ఎమ్మార్వో ను బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. రాష్ట్రమంతా ఇదే విధంగా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ప్రజా పాలన గ్రామసభలో ప్రజలు అడిగిన సమస్యలకు సమాధానం చెప్పకుండా దాటవేస్తూ దరఖాస్తులు తీసుకోవడానికి వచ్చిన తప్ప మీకు సమాధానం చెప్పడానికి కాదు అని బెదిరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ గ్రామ సభలో అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అధికారులు వత్తాసుగా పలుకుతున్నారే తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ గ్రామ సభలు పోలీస్ పహారాలో నిర్వహించడం విడ్డూరంగా ఉందని, ఈ గ్రామ సభలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దానమైన కొమురయ్య యాదవ్, దాసరి మహేందర్ ,బిఆర్ఎస్ గజ్వేల్ మండలం సోషల్ మీడియా అధ్యక్షులు బైరం శివకుమార్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్లు దవనమైన రామస్వామి, రజినీకాంత్, బిఆర్ఎస్ నాయకులు మధు, లక్ష్మణరావు, మంకిడి అశోక్, గద్ద స్వామి,మదుగారి బలకుమార్ తదితరు పాల్గొన్నారు.

## సిద్దిపేట డప్పుల ర్యాలీకి మాదిగలు తరలిరండి



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కోసం సిద్దిపేటలో జరిగే సన్నాహక ర్యాలీకి హుస్నాబాద్ నియోజకవర్గ మాదిగలంతా అధిక సంఖ్యలో కదలాలని రాష్ట్ర కమిటీ మెంబర్, ఎంఈఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటాన్ని పరిగణనలోకి తీసుకుని, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయడం కోసం కృష్ణన్న నాయకత్వంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని వచ్చేనెల 7న నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఓకే అన్న నేను కాల్ చేస్తా శనివారం రోజున సిద్దిపేటలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారని అన్నారు. కావున హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కెర సంపత్ కుమార్ మాదిగతో పాటు, ఎమ్మార్పీఎస్ జిల్లా జిల్లా నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, హుస్నాబాద్ మండల అధ్యక్షులు కొలుగూరి అశోక్ మాదిగ, అక్కన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల శ్యామ్ మాదిగ, జన్నే రవి మాదిగ, నాయకులు గడిపే ప్రసాద్ మాదిగ, కొండ్ర రమాదేవి మాదిగ, చెప్యాల శ్రీదేవి మాదిగ, బత్తుల దిలీప్ మాదిగ, వెంకటనారాయణ మాదిగ, జాల సురేష్ మాదిగ, గబ్బెట రామచంద్రం మాదిగ, చుంచు ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ క్యాంపస్ ను సందర్శించిన గజ్వేల్ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినీలు

గజ్వేల్ మేజర్ న్యూస్ : కళాశాల విద్యార్థినిలు క్షేత్ర పర్యటనలో భాగంగా కళాశాలలోని తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ విభాగానికి చెందిన బిఏ. బీకాం. & బీఎస్సీ విద్యార్థినీలు హైదరాబాదులోని పోచారం ఇన్ఫోసిస్ క్యాంపస్ ను సందర్శించారు. ఈ పర్యటనలో విద్యార్థినీలు అక్కడ ఉన్న ట్రైనర్లు, మరియు ఉద్యోగులతో మాట్లాడి సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ లో కెరియర్ కు అవసరమయ్యే అంశాలు. రిక్రూట్మెంట్ ప్రాసెస్ పై అవగాహన పొందారు. ఇన్ఫోసిస్ క్యాంపస్ సందర్శించి వారితో మాట్లాడుతున్నప్పుడు విద్యార్థినిలకు తాము భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలన్న ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ కొత్త టెక్నాలజీని నేర్చుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని కెరియర్లో ఉన్నత ప్రతిభ చూపాలని కోరారు, ఈ క్షేత్ర పర్యటనలో విద్యార్థినీలతోపాటు TSKC సమన్వయకర్త డాక్టర్ జె ఉమారాణి, ఐ . ఏ . సి. సమన్వయకర్త ఎం. ఎం. లక్ష్మి, అధ్యాపకులు సరోజన, TSKC ఫుల్ టైం మెంటర్ సిహెచ్.



సందీప్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక - కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు మేలు

### : టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి




కొండాపూర్ మెజర్ న్యూస్: :రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేల గ్రామసభలు ఎంతో దోహదపడతాయని తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్ర వారం కొండాపూర్ మండలం గొల్ల పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభను ప్రారంభించి అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడం కొరకు ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తుంది అని,ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎవరైనా కొత్త రేషన్ కార్డుల, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకోకుండా ఉంటే ఇప్పుడూ ఈ గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడీ,శ్రీధర్ రెడ్డి, వెంకటేశం గౌడ్. నర్సింలు. కిషన్ నాయక్. జగదీష్. ప్రభుదాస్. నర్సింలు. మల్లారెడ్డి. రామారావు దేశ్ పాండే. రామకృష్ణారెడ్డి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని లద్నూర్ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జీడిగంటి నర్సయ్య, అధ్యక్షులుగా మల్లారపు అశోక్, ఉపాధ్యక్షులుగా మాచర్ల ఆశిష్, రామడుగు రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాకాల కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శిలు పాకాల అజయ్, పులి సుధాకర్, కోశాధికారి జీడికంటి రవిరాజు , ఎంతమంది కార్యవర్గ సభ్యులు 8 మంది కార్యవర్గ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు

## ఆస్తి పన్ను ఎగవేస్తూ ప్రభుత్వాదాయానికి భారీ గండి

### యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలో అక్రమంగా గోదాములు ఏర్పాటు చేసి యజమాన్యం ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా భారీ గండి కొడుతున్నారని పారిశ్రామికవాడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పారిశ్రామిక వాడలో ఓ గదిని నిర్మించి రాత్రికి రాత్రే ప్రహరీ గోడను ఏర్పాటు చేశారు. దాదాపు ఎకరం స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రహరీ గోడను చుట్టూ కట్టారు. గోదాం అక్రమంగా నిర్వహిస్తూ మున్సిపాలిటీ ఆదాయాన్ని భారీగా గండి కొడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఆస్తి పన్ను ఎగవేతకు యజమాన్యం పాల్పడుతుందని తెలుస్తోంది. అక్రమంగా గోదాం నిర్వహిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని పారిశ్రామిక వాడ ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## ప్రజలను మభ్యపెట్టడానికి గ్రామసభలు: బిజెపి జిల్లా నాయకుడు శంకర్ గౌడ్

రామాయంపేట మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చేపడుతున్నాయని బిజెపి పార్టీ జిల్లా నాయకుడు శంకర్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను హామీల పేరిట కాలయాపన చేసిందని అదే తప్పు, కాంగ్రెస్ పార్టీ నేడు అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీ ల పేరిట ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా మర్చిపోయిందని దుయ్యబట్టారు. నేడు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పేరిట నిర్వహించి గ్రామసభలు ఏమాత్రం ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవని అన్నారు. కేవలం టూ తో మంత్రంగా మాత్రమే వీటిని నిర్వహిస్తున్నారని, అరువైన వారి పేర్లు జాబితాలో లేకపోవడం వల్ల ప్రజల నుండి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను సైతం అధికారులు నమోదు చేసుకోవాలని దుస్థితినిలకు ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా స్పష్టమైన వైఖరి అవలంబించి విధివిధానాలు అధికారులకు వివరించి అర్హులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## నేడు సిద్దిపేటలో ఎమ్మార్పీఎస్ సమావేశం



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ సమావేశం రామాయంపేటలో జరగవలసిన సమావేశం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశం సిద్దిపేటకు మార్చడం జరిగింది మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్యాల కిషన్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరైతారని జిల్లాలోని మెదక్ జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు సిద్దిపేటకు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము .

# నిరుపేదలను ఆగం చేస్తున్న సంక్షేమ పథకాలు

## - నిరాశకు లోనవుతున్న నిరుపేదలు - పార్టీకి మరియు సంపన్నులకు పెద్దపీట.

కొల్చారం మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఇల్లు పథకాల కోసం ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న నిరుపేదలు ఇల్లు ఇస్తామని చెప్పి మొండి చేయి చూయించిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు సంబంధించిన వివరాలు మొబైల్ యాప్ ద్వారా ఎవరికి ఇల్లు ఇవ్వాలి అని సర్వే నిర్వహించారు మొబైల్ యాప్ లో అన్ని ఇష్టారాజంగా తప్పుల తడకగా అధికారులు లబ్ధిదారులను సెలెక్ట్ చేయడం జరిగింది ఇదే కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో కూడా నిరుపేదలకు అన్యాయం జరిగింది రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చాక నిరుపేదలకు మేలు జరుగుతుందని అనుకుంటే ఇప్పటికి వచ్చిన రేవంత్ రెడ్డి పథకాలలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాల ప్రకారం నిరుపేదలకు అన్యాయం జరిగింది ఇప్పటికీ నర్సాపూర్ కాంసెన్సీ లోని అన్ని గ్రామాల్లో గ్రామసభ ప్రజాపాలనలో గందరగోళం నెలకొంటుంది ఎక్కడ చూసినా లబ్ధిదారులు తమ బాధలను అధికారులకు వ్యక్తం చేస్తున్నారు నిరుపేదల పట్ల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు కాంగ్రెస్ గవర్నమెంట్ రేవంత్ రెడ్డి సర్కాల్లో నిరుపేదల బతుకుల్లో వెలుగులు వస్తాయి అనుకుంటే చివరికి ఎటువంటి లబ్ది అందకపోవడంతో నిరాశకు లోనవుతున్నారు ఈ పథకాల పట్ల సరైన న్యాయం జరిగేలా చూడాలని లబ్ధిదారులు అధికారులను నాయకులను వేడుకుంటున్నారు శుక్రవారం కొల్చారంలో నిర్వహించిన గ్రామ సభలో లబ్ధిదారులు పథకాల పట్ల సరైన న్యాయం చేయాలని కొల్చారం సెక్రటరీ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు.



## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు..

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులు. ఉపాధ్యాయ సిబ్బంది జాతీయ బాలికల దినోత్సవం లోగోను ముగ్గులతో అందంగా అలంకరించారు.. కేజీబీవీ ప్రత్యేక అధికారి విజయ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## ఏఐఓసీడీ అద్వర్యంలో విజయవంతమైన రక్తదాన శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్: మెదక్ పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని హెల్ప్ ఆసుపత్రి లో నిర్వహించిన శిబిరంలో జిల్లాలోని మెడికల్ షాప్ యజమానులు పాల్గొని రక్త దానం చేశారు.ఏఐఓసీడీ ఏర్పడి 50 సంవత్సరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా ప్రభుత్వ రక్త నిధి కేంద్రం వారు కూడా పాల్గొన్నారు. రక్తదానం మహాదానమని, ప్రతి ఒక్కఆరోగ్య వంతులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి, జిల్లా అధ్యక్షులు తడుపునూరి రాజు, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి, అసోసియేషన్ జిల్లా నాయకులు వట్టం సంగమేశ్వర్, రాగం శ్రీనివాస్, కృష్ణ గౌడ్ ,నయీమ్, వీరమల్లి రమేష్, నేహా వెంకటేశం, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోగరి సుభాష్ చంద్రబోస్ , కోశాధికారి డి. జి .శ్రీనివాస్ శర్మ, కార్యవర్గ సభ్యుడు మద్దెల సత్యనారాయణ తో పాటు రక్త నిధి కేంద్రం అశోక్, జలాలుద్దీన్ లు పాల్గొని మెదక్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన దాతలు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అమలు పై బాధితుల నుండి దరఖాస్తులను తీసుకుంటున్న అధికారులు

### : మున్సిపల్ కమిషనర్ కే రమేష్ కుమార్. మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూం రెడ్డి



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్:ప్రజ పాలనలో ప్రజ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అశయమని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల కార్యక్రమంలో శుక్రవారం రోజున దరఖాస్తు స్వీకరణ చేపట్టారు దుబ్బాక మున్సిపల్ 18 20 వ వార్డు లో ప్రజా పాలన వార్డు సభ లో భాగంగా రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అప్లికేషన్ ఫామ్ దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ వనితా భూమి రెడ్డి మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ రాజయ్య వార్డు ప్రజలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తాం

### : మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరు పల్లి మండల పరిధిలోని పిటి వెంకటాపూర్ గ్రామంలో ప్రజా పాలన భాగంగా శుక్రవారం అధికారుల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ,రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల జాబితా చదివి వినిపించారు.అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.నూతన రేషన్ కార్డులు పాత రేషన్ కార్డులు మార్పులు చేర్పులు నిరంతరం కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్రి రమేష్ దెబ్బట మహేష్ బుర్రి కనకలక్ష్మి పెరక మహేష్ బుర్రి లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### : జిల్లా పంచాయతీ అధికారులు సాయిబాబా. అనిత



కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రజా పాలన సంక్షేమ పథకాల అమలులో భాగంగా మండల పరిధి లో గారకుర్తి గ్రామసభకు జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా. డివిజనల్ పంచాయతీ అధికారి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. 4 పథకాలు ఈ నెల 26 నుండి అమలవుతాయని తెలిపారు. గ్రామసభల ద్వారా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. జాబితాలో పేర్లు రానివారు గ్రామసభలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు ఈ పథకాల అమలు నిరంతరంగ కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

## ● నిబంధనల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక: కలెక్టర్ వల్లూరి క్రాంతి



కొండాపూర్/సంగారెడ్డి మేజర్ న్యూస్: రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. కొండాపూర్ మండలంలోని గుంతపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి గ్రామసభలలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాబితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజల నుండి అభ్యంతరాలను తీసుకోనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరఖాస్తు చేయాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయి రూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాభితాను గ్రామసభల్లో పెట్టడం జరిగిందని అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 25 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు చెప్పారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయాల్లోని ప్రజాపాలన సహయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర,ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వచ్చిన దరకాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాభితాపై అభ్యంతరాలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలో తహసీల్దార్ అనిత,ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ ఐ మహాదేవ్ మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై ఈనెల 26 నుండి ఈ నాలుగు పథకాలు అమల్లోకి వస్తాయని తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు.

కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా పాలన భాగంగా గ్రామ-సభ నిర్వహించారు. ఈసందర్భంగా తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు,పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా గ్రామ సభలో వెల్లడించారు. నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ భూవివరాలు కూడా తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మరియు పాతవి మార్పులు చేర్పులు నిరంతర ప్రక్రియ ఎవరైనా ఎంపిక జాబితాలో రాకపోతే మరల దరఖాస్తు చేసుకోవాలి గ్రామ సభలో తెలిపారు. ఎవరన్నా ఎంపిక సర్వే లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే వెల్లడించాలని ఈపథకాలపై అర్హులైన జాబితా ఎంపిక చేసి గ్రామ సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రెటరీ స్వప్నారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్,మాజీ సర్పంచ్ నవీన్ కుమార్,మాజీ ఎంపీటీసీలు ఇండ్ల కనకయ్య, తూ మహేందర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంతం కరుణాకర్,ఇండ్ల రాములు,కొల ఉపేందర్,మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఆబిడ్, సీసీ లింగం,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ జాతీయ జెండా వద్ద మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి - హాజరైన మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గారి ఆశయాలను కొనసాగిస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తుముకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ పట్టణం, గాంధీనగర్ లోని జాతీయ జెండా వద్ద శుక్రవారం ఉదయం మహాత్మా గాంధీ విగ్రహాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని అన్నారు. దేశ ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు కాబట్టి నేటికీ అందరం గాంధేయ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి తోపాటు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రామునిగారి శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, నాగులపల్లి వేమారెడ్డి, ర్యాకల కృష్ణ గౌడ్, ఆకుల శ్రీరాములు, బజారు విశ్వారాజు, రామునిగారి చిన్న నాగరాజుగౌడ్, ఉమర్, అశ్ను, షరీఫ్,



ఆబోతుపల్లి కే.నర్సింలు, టి.ఎన్.శ్రీనివాస్, బియాణి తిరుపతి రెడ్డి , వంశిధర్ రెడ్డి, మామిండ్ల లింగం, రాం రాజు వెంకట గోపాల కృష్ణ, కోడీప్యాక టక్కయ్య గుప్త, బొంది సిద్దిరాములు గౌడ్, కృష్ణారెడ్డి, సర్గల నర్సింలు, సాధ వెంకటరాములు, బోల్లు నాగులు, దామోదర్ రెడ్డి, కోవురి శ్రీనివాస్ గుప్త, చందా నారాయణగుప్త, ఉప్పల నర్సింలుగుప్త, కోడిప్యాక లక్ష్మణ్ రావుగుప్త, దుర్గం నగేష్, సరగ నర్సింలు బాబు, స్వామి, అజయ్, జింక మల్లేష్, మామిండ్ల శ్రీనివాస్, నందాల శ్రీధర్, దివాన్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనం కోసం స్థల పరిశీలన



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కుల పెద్దలు ఆయా పార్టీల నాయకులు స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ఆమోదయోగ్యమైన స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రామకిష్టయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రసభాసగా మారిన పేట గ్రామసభ..



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది.. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు రాకపోవడంతో పలువురు తమకు ఎందుకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాలేవని అధికారులను నిలదీశారు.. పేట తాసిల్దార్ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని.. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్ పేట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు.. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ .. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని.. . నాయకులు ఆర్ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్.గంగారెడ్డి.. బాను..విఠల్ రెడ్డి. . నరసింహ చారి హరికిషన్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ




రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు ఎకరాకు 6000 చొప్పున రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం ఈనెల 26 న ప్రారంభం జరుగుతుంది ఇందులో భాగంగా 1 -1 -2025 తేదీలోపు కొత్తగా పట్టదారు పాస్ పుస్తకం పొందిన రైతులందరూ వెంటనే రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని రామయంపేట మండల వ్యాప్తంగా 767 మంది రైతులకు కొత్తగా పట్ట పాస్ పుస్తకాలు జారీ చేయడం జరిగిందని వీరందరూ వెంటనే తమ వ్యవసాయ పట్ట పాసు పుస్తకం జిరాక్స్ మరియు బ్యాంకు ఖాతా మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ను వ్యవసాయ కార్యాలయంలో గాని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు గాని వెంటనే అందజేయాలని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు బ్యాంకు ఖాతాలకు సంబంధించి క్రాప్ లోన్ అకౌంట్ ఉన్న లేదా యాక్టివేట్ లేని అకౌంటు ఉన్న అకౌంట్ మార్పు కోసం కొత్తగా బ్యాంకు ఖాతా వాటి వివరాలను వ్యవసాయ కార్యాలయం లో అందజేయాలని తెలిపారు ఇంతకుముందే పట్టా పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసా పొందుతున్నటువంటి రైతులు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, సాయి కృష్ణ, ప్రవీణ్ ,సందీప్ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మున్సిపాలిటీలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ సభలు నిరుపేదలకే సంక్షేమ పథకాలు

### 13వ వార్డులో కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు రోజు గ్రామసభలు నిర్వహించి 13 వార్డ్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, 16 కలిసి వార్డులలో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నటువంటి రేషన్ కార్డు నిరుపేద కుటుంబాలకే చెందుతాయని వార్డుల్లో అర్థమయ్యే విధంగా నచ్చని చెప్పారు, ఇంకా ఎవరైనా పథకాలు అందని అరువులు ఉంటే ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు, మున్సిపల్ మేనేజర్ రఘువరన్ మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు, కార్యక్రమంలో మున్సిపల్ వాడు కౌన్సిలర్ కొడిపాక నారాయణ గుప్తా, మేనేజర్ రఘు వర్ధన్ వాడా ఆఫీసర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## చోడో మొబైల్ చలో మైదాన్ అంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవం



సిద్దిపేట:మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30 వరకు ఖేలో భారత్ క్రీడోత్సవ్ 2025 పేరిట కళాశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు క్రీడోత్సవ్ కన్వీనర్ సాయి శంకర్. శుక్రవారం సాయి శంకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ చోడో మొబైల్ చలో మైదాన్ అనే నినాదంతో ఏబీవీపీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా విద్యార్థులను శారీరకంగా,మానసికంగా దృఢంగా చేయడమే లక్ష్యంగా ఈ క్రీడోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఫోన్ విడిచి మైదానంలోకి వచ్చి ఆటల పోటీల్లో పాల్గొని వారిలోని క్రీడా నైపుణ్యంతో ఇటు ఆటల్లోనూ,అటు చదువులోనూ రాణించాలని కోరారు. ఈ క్రీడోత్సవంలో విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో నగర కార్యదర్శి పరశురామ్,క్రీడోత్సవ్ కో కన్వీనర్లు భాను,శ్రవణ్,హరీష్,అభినయ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ , ఇన్చార్జి సిడిపిఓ సస్పెన్షన్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: నారాయణఖేడ్ ఇన్చార్జి సిడిపిఓ, ఎన్ .సుజాత, మండలంలోని వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ ఆర్ .అంబిక లను సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కాంతివల్లూరు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటాపూర్ అంగన్వాడి కేంద్రంలో భవనం పైకప్పు పెచ్చులు ఊడిపోయి ఐదుగురు చిన్నారులు గాయాలపాలు కావడంతో అందుకు బాధ్యులుగా అంగన్వాడీ టీచర్, ఇన్చార్జి సిడిపివోలను కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. జిల్లాలోని ప్రమాదకరంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల సమాచారం అందజేయాలని, జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణిని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి నెలకు ఒకసారి భవనాల పరిశీలించాలి , పిల్లల భద్రతకు అవసరమైన అన్ని తక్షణ చర్యల చేపట్టాలని అన్నారు . ప్రమాదకరంగా ఉన్న భవనాల నుండి అంగన్వాడీ కేంద్రాలను వెంటనే ఇతర భవనాలకు మార్చాలని కలెక్టర్ ఆదేశించారు.

## అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదు : మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి




మద్దూర్/మేజర్ న్యూస్ : అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం అధ్యక్షతనగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, గ్రామ సభలను విజయవంతం చేసిన ప్రజలకు అయిన కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు చింతించొద్దని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన గ్రామసభలు విజయవంతంగా జరుగుతుంటే కావాలనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ కార్యకర్తలతో సభలను అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి ఐదు సంవత్సరాలు పట్టింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఆగస్టు 15 తారీకు లోపు రైతును తీసుకున్న 2 లక్షల రుణమాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ఓర్వలేకే బి ఆర్ ఎస్ నాయకులు అభివృద్ధికి అడ్డుపడుతూ భౌతిక దాడులకు దిగుతున్నారన్నారు. దాడులకు దిగితే భయపడేవారు కాంగ్రెస్ నాయకులు కాదని బి ఆర్ ఎస్ నాయకులకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, పార్టీ మద్దూరు మండల ఉపాధ్యక్షులు మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు దాసరి పద్మారెడ్డి, తాజ్ మహమ్మద్, ఇట్టబోయిన కనక చంద్రం, నాయకులు గుండె గోని మల్లేశం, బోయిని రాంబాబు, వేల్పుల ప్రకాశం, బూరుగు రాజు, ముంతాజ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్ పై లారీ దగ్ధం - టైర్ పేలి పూర్తిగా దగ్ధమైన లారీ



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ మండల పరిధిలోని పటేల్ గూడా గ్రామ శివారులోని రింగ్ రోడ్డుపై టైరు పేలి లారీ దగ్ధం, మహారాష్ట్ర నుండి కోళ్లదాన తీసుకొని విశాఖపట్నం వెళుతున్న లారీ MS 24 AB 8088 నంబర్ –గల లారీ శుక్రవారం తెల్లవారుజామున రన్నింగ్ లో ఉండగా ఒక్కసారిగా టైరు పగలడంతో మంటలు వ్యాపించి –కోళ్ల – ఫామ్ కు తరలిస్తున్న దాన పూర్తిగా దగ్ధమైంది, స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో – సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు, అప్పటికే కోళ్ల ఫామ్ కు, తరలిస్తున్న దాన పూర్తిగా దగ్ధమైపోయింది. డ్రైవర్ క్లీనర్ కు తప్పిన ప్రమాదం, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన– పోలీసులు

## వెంకటాపురంలో ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామంలో శుక్రవారం నాడు ప్రజా పాలన కార్యక్రమం తాజా మాజీ ఎంపిటీసి ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్బంగా ఒగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు, ప్రజా పాలన, గ్రామసభలలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా తదితర పతకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పతకాలు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వీరేశం, గ్రామ సెక్రెటరీ ఇమ్రాన్,ఏఈఓ ఉమా, ఎక్స్ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, కాంగ్రెస్ పార్టీ బీసీఎల్ అధ్యక్షుడు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అశోక్, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,నరేష్ గౌడ్, పెద్ద పోచన్న, నరేందర్, ప్రేమానందం,హరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్

### నాయకులకు సన్మానం



మద్దూరు/మేజర్ న్యూస్: మండలంలోని కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు కోల సాయిలు లను పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలకు

### రాష్ట్రస్థాయి ఎక్స్ లెన్స్ అవార్డు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థులకు నైపుణ్య ఆధారిత విద్యను అందిస్తున్నందుకు గాను ఇష్టః ఫౌండేషన్ మరియు ఏవి సొల్యూషన్స్ వారు సంయుక్తంగా రాష్ట్రస్థాయి ఎక్స్ లెన్స్ అవార్డును జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల కు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ ప్రణీత హాజరై సంస్థ సీఈవోల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల కు ఈ అవార్డు రావడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది.